క్లుప్తంగా

4న చెవిరెడ్డి భాస్కరరెడ్డి పర్యటన

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆత్మీయ సమావేశం ఈ నెల 4న వెలిగండ్లలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పాల్లా సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఈ నెల 4న ఆత్మీయ సభ నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి తెలిపారు. స్థానిక శ్రీనివాస రైస్ మిల్లులో జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, నేతలు హాజరుకావాలని కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

గుడ్లూరు: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..గుడ్లూరు-కందుకూరు ప్రధాన రహదారి పక్కన ఉన్న ఉప్పుటేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై లక్ష్మణరావు సిబ్బందితో దాడి చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

పొగాకు అత్యధిక ధర రూ. 232



వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 232 వ్యాపారులు కొనుగోలు చేశారు. తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1128 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 989 కొనుగోలు జరిగగా, 139 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ఠ ధర రూ. 232 కాగా, కనిష్ఠ ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 228. 75 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 23 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నవోదయకు ఆరుగురు ఎంపిక



కొణిజేడులో నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులు

టంగుటూరు: మండలంలోని కొణిజేడు శ్రీనివాస యూపీ స్కూలుకు చెందిన ఆరుగురు విద్యార్థులు నవోదయ సీట్లు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ కొల్లి శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. కె. తేజశ్రీ, ఎ. విష్ణు వర్ధన్, టి. శ్రేయ, జి. అఖిలేష్ యాదవ్, పి. లక్ష్మి, సీహెచ్ జాహ్నవి నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించారన్నారు. విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

13 మంది జూదరుల అరెస్టు

కందుకూరు రూరల్: మండలంలోని విక్కిరాలపేటలో జూదం ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు కందుకూరు రూరల్ ఎస్సై పి.నరేష్ తెలిపారు. గ్రామంలో పేకాటాడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి 13 మంది జూదరులతో పాటు రూ.11 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



పామూరు సమావేశంలో నాయకులతో ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల



ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, సరితా రెడ్డి

సైనికుల్లా పనిచేయండి

- కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దాం
- కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్



ముస్లింనేతలతో మాట్లాడుతున్న దద్దాల

పామూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి అఖండ విజయంతో కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి మరోమారు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేసుకుందామని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలంతా సైనికుల్లా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ పేదల, బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలంటే మరోమారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి కావాల్సిన చారిత్రాత్మక ఆవశ్యకత ఉందన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

ప్రతి బూత్‌లో మెజారిటీపై దృష్టి సారించాలి

సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని 68 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌లోనూ వైఎస్సార్ సీపీకి మెజారిటీ వచ్చేలా ప్రణాళికలు రూపొందించుకుని ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల పాలనలో ప్రజలకు అందించిన పథకాలు, లబ్ధిని ప్రజలకు వివరిస్తే ప్రతిపక్ష టీడీపీకి డిపాజిట్లు వచ్చే పరిస్థితి కూడా ఉండదన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్ బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, షేక్.గయాజ్, జె.గోవిందయ్య, చల్లా సుబ్బారావు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, ఎం కస్తూరిరెడ్డి, చెనికల శ్రీను, మిరియం రామారావు, యం.అనంతరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, నారా రవికుమార్‌రెడ్డి, కోటపాటి రవికుమార్‌రెడ్డి, చప్పిడి అజయ్, కొత్తూరి రవి, మంచికంటి మధు, పబ్బతి సూరి, శ్యామల మాల్యాద్రిరెడ్డి, ఎంపీటీ నాయబ్, ఎలికా అచ్చయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 11వ వార్డులోని కాశీపురంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, మాలకొండారెడ్డి, చిట్టాబత్తుని శ్రీను, సింగం రెడ్డి ఆదిరెడ్డి, సీహెచ్ కృష్ణారెడ్డి, బీరం శ్రీను, చిట్టాబత్తి వెంకటేశ్వర్లు, పుల్లల దేవి కేశవులు, తోటకూరి యాకోబు, పరిసపోగు ఏసుబు, ఓబులయ్య, నిక్క కోటిరెడ్డి, ఎలమందారెడ్డి, నాగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే జిలాని, పండ్ల ఖాదర్, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దేవరాజ్, దాసరి మురళీ, బొట్టు శ్రీను, నాగూర్ వలి, రహిమాన్, సుధాకర్‌రెడ్డి, భారతీ, నాగూర్‌బీ, బి.నాగమణి, షకీలా, పి.ఖాదర్ ఖాన్, ఖాదర్ బాషా, నాలి వెంకటేశ్వర్లు, డబ్బుకొట్టు రవి, దాసరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: ముస్లిం మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ సోదరులు వైఎస్సార్ సీపీకి వెన్నెముక అని పార్టీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. పామూరులోని ప్రముఖ ముస్లిం నాయకులు, పారిశ్రామికవేత్త షేక్.షంషూర్, షేక్.హాజీగౌస్‌లతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం సోదరులందరూ ఒక్కతాటిపై నిలిచి సీఎంగా మరోమారు జగన్ మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఇన్‌చార్జ్ దద్దాల కోరారు. అనంతరం పలువురితో సమావేశం నిర్వహించి 4వ తేదీన ఏర్పాటుచేయనున్న ఆత్మీయ విందుకోసం స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, పువ్వాడి రాంబాబు, షేక్.షంషూర్, షేక్.హాజీగౌస్, మందిరెడ్డి నారాయణరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, పాలేటి ప్రేమ్‌కుమార్, జె.గోవిందయ్య, శ్రీరాం శ్రీను, మితికాల బాలక్రిష్ణ, బారా షరీఫ్, కోడూరి రామసుబ్బారెడ్డి, చెనికల శ్రీను పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వడ్డెపాలేనికి చెందిన 8 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ లోకి పార్టీ నాయకులు కుంచాల రవి, సాయివేణు, తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. చేరిన వారిలో తన్నీరు శ్రీను, కుంచాల ప్రసాద్, తన్నీరు ఏడుకొండలు, తన్నీరు వెంకటేష్, కుంచాల వెంకటేశ్వర్లు, కుంచాల భారతి, బూర్సు కొండయ్య, కుంచాల నిరంజన్‌లకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీలో చేరికలు బాగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు.

నవరత్నాలతో సంక్షేమ కాంతులు

హనుమంతునిపాడు: నవరత్నాలతోనే పేదల జీవితాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని ఉమ్మనపల్లి, ఉసుల్లపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారంనిర్వహించారు. సర్పంచ్ కొదమల చిన్నమరియమ్మ, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, నాయకులు తెల్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వైఎస్సార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలన్నీ ఇంటికే చేరుతున్నాయన్నారు. జగనన్నతోనే ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. అందరం సమష్టిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాలనారాయణకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, సర్పంచ్ కొదమల చిన్నమరియమ్మ, నాయకులు వెంకటరావు, కొదమల ప్రసాదు, కె.జయరావు, కె.జయన్న, మాజీ సర్పంచ్ సుజాత, జి.రమేష్, ఆర్ .కొండారెడ్డి, కె.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మనపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు

పుస్తక పఠనంతో మానసిక ఒత్తిడి దూరం

వెలిగండ్ల: పుస్తకం ఓ మంచి ప్రాణ స్నేహితుడితో సమానమని గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగళ్లూరు జెడ్పీహైస్కూల్‌లో సర్వశిక్ష అభియాన్, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాతృబాషను రక్షించుకోవడానికి పిల్లలకు పుస్తకాలు దగ్గర చేయడం ఓ మంచి మార్గమన్నారు. చదువు మెదడుకు పదును పెడుతుందని, పుస్తక పఠనానికి కొంత సమయం కేటాయించడం మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. హెచ్‌ఎం కోటిరెడ్డి, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.



మొగళ్లూరులో మాట్లాడుతున్న గుడ్‌హెల్ప్ డైరెక్టర్ మంద్రు రమేష్

కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



మొగళ్లూరులో మాట్లాడుతున్న సీఐ రామ్‌నాయక్

వెలిగండ్ల: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పామూరు సీఐ రామ్‌నాయక్ అన్నారు. కనిగిరి డీఎస్పీ రామరాజు ఆధ్వర్యంలో తమ్మినేనిపల్లి, మొగళ్లూరు పురవీధుల్లో మంగళవారం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు సీఐ రామ్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున కేసుల నమోదైతే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలన్నారు. వెలిగండ్ల, ఎస్సై శివ, సీఎస్‌పురం ఎస్సై ప్రేమ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీటీసీ గుంటకకు మాతృవియోగం



గుంటక రామసుబ్బమ్మ

వెలిగండ్ల: జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డికి మాతృవియోగం కలిగింది. గుంటక తిరుపతిరెడ్డి తల్లి గుంటక రామసుబ్బమ్మ హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. 3వ తేదీ స్వగ్రామమైన వెదుళ్లచెరువులో గుంటక రామసుబ్బమ్మ అంతిమయాత్ర జరుగుతుందని గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. మార్చి 31వ తేదీ గుంటక తిరుపతి రెడ్డి అక్క తిరుపతమ్మ హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆమె అంతిమయాత్ర నిర్వహించి తిరిగి కనిగిరి వస్తుండగా తల్లి గుంటక రామసుబ్బమ్మ కన్నుమూసినట్లు తెలిసింది. వెంటనే వెనుతిరిగి హైదరాబాద్ వెళ్లి గుంటక రామసుబ్బమ్మ భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు.

చినమస్తాన్ సతీమణి ముంతాజ్ బేగం మృతి



ముంతాజ్ బేగం భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల తదితరులు

కనిగిరి రూరల్: కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే చిన మస్తాన్ సతీమణి ఎస్‌కే ముంతాజ్ బేగం(58) సోమవారం అర్ధ రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని మంగళవారం పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఇతర నేతలు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు.

324 మందికి వైద్య పరీక్షలు

సీఎస్‌పురం(పామూరు): ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఆరోగ్యానికి భరోసానిస్తున్నాయని డాక్టర్ సందిరెడ్డి మురళి అన్నారు. మండలంలోని నల్లమడుగుల పాఠశాలలో మంగళవారం ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందిరెడ్డి మురళి, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ఎం ప్రవీణ, డాక్టర్ మహేష్ 324 మందికి సాధారణ వ్యాధులకు, దీర్ఘకాలిక వ్యాధులకు, ఇతర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సచివాలయ పీఎస్ మహేష్, సీహెచ్ఓ ఎం వెంగయ్య, ఎంఎల్‌హెచ్‌పీ ఎం ఆశాజ్యోతి, శ్రీరాం లక్ష్మీకాంతమ్మ, ఎస్.ఆథోనమ్మ, వైద్యశిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

4న చెవిరెడ్డి భాస్కరరెడ్డి పర్యటన

వెలిగండ్ల: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆత్మీయ సమావేశం ఈ నెల 4న వెలిగండ్లలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పాల్లా సుబ్రహ్మణ్యం తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొంటారన్నారు. ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఈ నెల 4న ఆత్మీయ సభ నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి తెలిపారు. స్థానిక శ్రీనివాస రైస్ మిల్లులో జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, నేతలు హాజరుకావాలని కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

గుడ్లూరు: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..గుడ్లూరు-కందుకూరు ప్రధాన రహదారి పక్కన ఉన్న ఉప్పుటేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై లక్ష్మణరావు సిబ్బందితో దాడి చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు కోర్టులో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

పొగాకు అత్యధిక ధర రూ. 232


వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 232 వ్యాపారులు కొనుగోలు చేశారు. తూర్పునాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1128 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 989 కొనుగోలు జరిగగా, 139 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 232 కాగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 228. 75 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 23 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నవోదయకు ఆరుగురు ఎంపిక


కొణిజేడులో నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులు

టంగుటూరు: మండలంలోని కొణిజేడు శ్రీనివాస యూపీ స్కూలుకు చెందిన ఆరుగురు విద్యార్థులు నవోదయ సీట్లు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ కొల్లి శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. కె. తేజశ్రీ, ఎ. విష్ణు వర్ధన్, టి. శ్రేయ, జి. అఖిలేష్ యాదవ్, పి. లక్ష్మి, సీహెచ్ జాహ్నవి నవోదయ ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించారన్నారు. విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

13 మంది జూదరుల అరెస్టు

కందుకూరు రూరల్: మండలంలోని విక్కిరాలపేటలో జూదం ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు కందుకూరు రూరల్ ఎస్సై పి.నరేష్ తెలిపారు. గ్రామంలో పేకాటాడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి 13 మంది జూదరులతో పాటు రూ.11 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.


పామూరు సమావేశంలో నాయకులతో ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల


ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, సరితా రెడ్డి

సైనికుల్లా పనిచేయండి

- కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దాం
- కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్


ముస్లింనేతలతో మాట్లాడుతున్న దద్దాల

పామూరు: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి అఖండ విజయంతో కనిగిరి కొండపై వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి మరోమారు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎం చేసుకుందామని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా అధ్యక్షతన నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలంతా సైనికుల్లా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ పేదల, బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలంటే మరోమారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి కావాల్సిన చారిత్రాత్మక ఆవశ్యకత ఉందన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.

ప్రతి బూత్‌లో మెజారిటీపై దృష్టి సారించాలి

సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని 68 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌లోనూ వైఎస్సార్ సీపీకి మెజారిటీ వచ్చేలా ప్రణాళికలు రూపొందించుకుని ఇంటింటా ప్రచారం చేయాలని సూచించారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల పాలనలో ప్రజలకు అందించిన పథకాలు, లబ్ధిని ప్రజలకు వివరిస్తే ప్రతిపక్ష టీడీపీకి డిపాజిట్లు వచ్చే పరిస్థితి కూడా ఉండదన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్ బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్, షేక్.గయాజ్, జె.గోవిందయ్య, చల్లా సుబ్బారావు, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం కస్తూరిరెడ్డి, చెనికల శ్రీను, మిరియం రామారావు, యం.అనంతరెడ్డి, ఓగూరి ఏడుకొండలు, నారా రవికుమార్‌రెడ్డి, కోటపాటి రవికుమార్‌రెడ్డి, చప్పిడి అజయ్, కొత్తూరి రవి, మంచికంటి మధు, పబ్బతి సూరి, శ్యామల మాల్యాద్రిరెడ్డి, ఎంఏటీ నాయబ్, ఎలికా అచ్చయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి, దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 11వ వార్డులోని కాశీపురంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి జరిగిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందచేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, మాలకొండారెడ్డి, చిట్టాబత్తుని శ్రీను, సింగం రెడ్డి ఆదిరెడ్డి, సీహెచ్ కృష్ణారెడ్డి, బీరం శ్రీను, చిట్టాబత్తి వెంకటేశ్వర్లు, పుల్లల దేవి కేశవులు, తోటకూరి యాకోబు, పరిసపోగు ఏసుబు, ఓబులయ్య, నిక్క కోటిరెడ్డి, ఎలమందారెడ్డి, నాగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్‌కే జిలాని, పండ్ల ఖాదర్, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దేవరాజ్, దాసరి మురళీ, బొట్టు శ్రీను, నాగూర్ వలి, రహిమాన్, సుధాకర్‌రెడ్డి, భారతీ, నాగూర్‌బీ, బి.నాగమణి, షకీలా, పి.ఖాదర్ ఖాన్, ఖాదర్ బాషా, నాలి వెంకటేశ్వర్లు, డబ్బుకొట్టు రవి, దాసరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

పామూరు: ముస్లిం మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ సోదరులు వైఎస్సార్ సీపీకి వెన్నెముక అని పార్టీ కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. పామూరులోని ప్రముఖ ముస్లిం నాయకులు, పారిశ్రామికవేత్త షేక్.షంషూర్, షేక్.హాజీగౌస్‌లతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం సోదరులందరూ ఒక్కతాటిపై నిలిచి సీఎంగా మరోమారు జగన్ మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఇన్‌చార్జ్ దద్దాల కోరారు. అనంతరం పలువురితో సమావేశం నిర్వహించి 4వ తేదీన ఏర్పాటుచేయనున్న ఆత్మీయ విందుకోసం స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, యాదాల సాయికిరణ్, ఏయంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, పువ్వాడి రాంబాబు, షేక్.షంషూర్, షేక్.హాజీగౌస్, మందిరెడ్డి నారాయణరెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, పాలేటి ప్రేమ్‌కుమార్, జె.గోవిందయ్య, శ్రీరాం శ్రీను, మిత్తికాల బాలక్రిష్ణ, బారా షరీఫ్, కోడూరి రామసుబ్బారెడ్డి, చెనికల శ్రీను పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వడ్డెపాలేనికి చెందిన 8 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ లోకి పార్టీ నాయకులు కుంచాల రవి, సాయివేణు, తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. చేరిన వారిలో తన్నీరు శ్రీను, కుంచాల ప్రసాద్, తన్నీరు ఏడుకొండలు, తన్నీరు వెంకటేష్, కుంచాల వెంకటేశ్వర్లు, కుంచాల భారతి, బూర్సు కొండయ్య, కుంచాల నిరంజన్‌లకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీలో చేరికలు బాగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు.

నవరత్నాలతో సంక్షేమ కాంతులు


ఉమ్మనపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు

హనుమంతునిపాడు: నవరత్నాలతోనే పేదల జీవితాల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని ఉమ్మనపల్లి, ఉసుల్లపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారంనిర్వహించారు. సర్పంచ్ కొదమల చిన్నమరియమ్మ, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, నాయకులు తెల్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వైఎస్సార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలన్నీ ఇంటికే చేరుతున్నాయన్నారు. జగనన్నతోనే ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. అందరం సమష్టిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాలనారాయణకు, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, సర్పంచ్ కొదమల చిన్నమరియమ్మ, నాయకులు వెంకటరావు, కొదమల ప్రసాదు, కె.జయరావు, కె.జయన్న, మాజీ సర్పంచ్ సుజాత, జి.రమేష్, ఆర్ .కొండారెడ్డి, కె.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక ఒత్తిడి దూరం


మొగళ్లూరులో మాట్లాడుతున్న గుడ్‌హెల్ప్ డైరెక్టర్ మండ్రు రమేష్

వెలిగండ్ల: పుస్తకం ఓ మంచి ప్రాణ స్నేహితుడితో సమానమని గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని మొగళ్లూరు జెడ్పీహైస్కూల్‌లో సర్వశిక్ష అభియాన్, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాతృబాషను రక్షించుకోవడానికి పిల్లలకు పుస్తకాలు దగ్గర చేయడం ఓ మంచి మార్గమన్నారు. చదువు మెదడుకు పదును పెడుతుందని, పుస్తక పఠనానికి కొంత సమయం కేటాయించడం మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. హెచ్‌ఎం కోటిరెడ్డి, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాలతో కవాతు


మొగళ్లూరులో మాట్లాడుతున్న సీఐ రామ్‌నాయక్

వెలిగండ్ల: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పామూరు సీఐ రామ్‌నాయక్ అన్నారు. కనిగిరి డీఎస్పీ రామరాజు ఆధ్వర్యంలో తమ్మినేనిపల్లి, మొగళ్లూరు పురవీధుల్లో మంగళవారం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు సీఐ రామ్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున కేసుల నమోదైతే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించాలన్నారు. వెలిగండ్ల, ఎస్సై శివ, సీఎస్‌పురం ఎస్సై ప్రేమ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీటీసీ గుంటకకు మాతృవియోగం


గుంటక రామసుబ్బమ్మ

వెలిగండ్ల: జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డికి మాతృవియోగం కలిగింది. గుంటక తిరుపతిరెడ్డి తల్లి గుంటక రామసుబ్బమ్మ హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. 3వ తేదీ స్వగ్రామమైన వెదుళ్లచెరువులో గుంటక రామసుబ్బమ్మ అంతిమయాత్ర జరుగుతుందని గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. మార్చి 31వ తేదీ గుంటక తిరుపతిరెడ్డి అక్క తిరుపతమ్మ హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆమె అంతిమయాత్ర నిర్వహించి తిరిగి కనిగిరి వస్తుండగా తల్లి గుంటక రామసుబ్బమ్మ కన్నుమూసినట్లు తెలిసింది. వెంటనే వెనుతిరిగి హైదరాబాద్ వెళ్లి గుంటక రామసుబ్బమ్మ భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు.

చినమస్తాన్ సతీమణి ముంతాజ్ బేగం మృతి


ముంతాజ్ బేగం భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల తదితరులు

కనిగిరి రూరల్: కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే చిన మస్తాన్ సతీమణి ఎస్‌కే ముంతాజ్ బేగం(58) సోమవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని మంగళవారం పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఇతర నేతలు ఆమె భౌతికకాయానికి నివాళులర్పించారు.

324 మందికి వైద్య పరీక్షలు

సీఎస్‌పురం(పామూరు): ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఆరోగ్యానికి భరోసానిస్తున్నాయని డాక్టర్ సందిరెడ్డి మురళి అన్నారు. మండలంలోని నల్లమడుగుల పాఠశాలలో మంగళవారం ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందిరెడ్డి మురళి, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ఎం ప్రవీణ, డాక్టర్ మహేష్ 324 మందికి సాధారణ వ్యాధులకు, దీర్ఘకాలిక వ్యాధులకు, ఇతర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సచివాలయ పీఎస్ మహేష్, సీహెచ్‌ఓ ఎం వెంగయ్య, ఎంఎల్‌హెచ్‌పీ ఎం ఆశాజ్యోతి, శ్రీరాం లక్ష్మీకాంతమ్మ, ఎస్.ఆథోనమ్మ, వైద్యశిబ్బంది పాల్గొన్నారు.